## శాకంబరీ మాతగా అమ్మవార్లు

హనుమకొండ : శాకంబరి అలంకరణలో పద్మాక్షి

భీమదేవరపల్లి : కొత్తకొండలో భద్రకాళీ

భీమదేవరపల్లి/హనుమకొండ, జూలై 21 : కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఆదివారం భద్రకాళీ అమ్మవారు శాకంబరీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్‌రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు. హనుమకొండ పద్మాక్షికాలనీలోని హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో శాకంబరీ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం అమ్మవారికి సూక్త పారాయణంతో అభిషేకం చేసినట్లు అర్చకులు నాగిళ్ల శంకర్‌శర్మ, నాగిళ్ల షణ్ముఖశర్మ తెలిపారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పూలతో అలంకరించారు.

## ఎమ్మెల్యేకు టీఎన్జీవోల జన్మదిన శుభాకాంక్షలు

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవోలు

హనుమకొండ, జూలై 21 : ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి జిల్లా టీఎన్జీవో నేతలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలిసిన టీఎన్జీవోలు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు శ్యామ్‌సుందర్, కత్తి రమేశ్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు సలీం, చీకటి శ్రీనివాస్, రాజీవ్, రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## అందెశ్రీ చేతుల మీదుగా పుస్తకావిష్కరణ

హనుమకొండ, జూలై 21 : మడత భాస్కర్ సంపాదకత్వంలో రూపొందించిన 'నాకు నచ్చిన గురువు' వ్యాస సంకలనం పుస్తకాన్ని కవి అందెశ్రీ ఆవిష్కరించారు. ఆదివారం బాలసముద్రంలోని సామ జగన్‌మోహన్ స్మారక భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అందెశ్రీ మాట్లాడుతూ.. ఈ పుస్తకం అందరికీ ఆదర్శ ప్రాయం అని కొనియాడారు. కార్యక్రమంలో విరమణ ప్రొఫెసర్లు బన్న అయిలయ్య, పంతంగి వెంకటేశ్వర్లు, చక్రవర్తుల శ్రీనివాస్, ఆకెళ్ల రాఘవేంద్ర పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దామెర, జూలై 21 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏఎన్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఉపాధ్యాయులు ఆగయ్య, రమేశ్, జనార్దన్, ఎల్లయ్య, కమలాకర్, గోపాల్‌రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

## పేద విద్యార్థి ఉన్నత చదువుకు ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న కావ్య, శ్రీహరి

హనుమకొండ, జూలై 21 : పేద విద్యార్థి ఉన్నత చదువులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండగా నిలిచారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వీరారెడ్డి కుమారుడు మనిర్వేశ్‌రెడ్డి ఎంసెట్‌లో ర్యాంక్ సాధించి, కిట్స్ వరంగల్‌లో సివిల్ ఇంజినీరింగ్ సీటు సాధించాడు. అయితే, కాలేజీ ఫీజు చెల్లించే ఆర్థిక స్తోమత వారికి లేదని తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అతడికి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేకు మనిర్వేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదెల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

CHANGE OF NAME
I, CHANDRA SEKHAR KANNA (Old name), S/o: KANNA HARINATH RAO, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA CHANDRA SHEKHAR S/o: KANNA HARINATH RAO for all purposes.

CHANGE OF NAME
I, N NEERAJA (Old name), W/o: KANNA CHANDRA SEKHAR, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA NEERAJA W/o: KANNA CHANDRA SHEKHAR for all purposes.

CHANGE OF NAME
I, VINJAMURI UMA (Old name), W/o: VAKULABHARANAM SRINIVAS, Resident of H.no: 1-7-495, APHB Colony, Subedari, Hanamkonda, Telangana, 506001. I have changed my name as VAKULABHARANAM UMA, W/o: VAKULABHARANAM SRINIVAS for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# విస్తారంగా వర్షం

- అన్నదాతల్లో ఆనందం
- ఊపందుకోనున్న వరి నాట్లు
- శాయంపేటలో అత్యధిక వర్షపాతం
- ఐనవోలులో అత్యల్పం
- చెరువుల్లోకి స్వల్పంగా వరదనీరు

హనుమకొండ సబర్బన్ : కోతుల నడుమ వాగులోకి చేరుతున్న వరద

హనుమకొండ సబర్బన్/హనుమకొండ/వరంగల్/శాయంపేట/కమలాపూర్, జూలై 21 : బంగాళఖాతంలో ఏర్పడ్డ తుపాను ప్రభావంతో జిల్లాలో విస్తారంగా వర్షం కురుస్తున్నది. జిల్లాలో 1.50లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తారని అధికారులు అంచనా వేశారు. శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభమైన ముసురు ఆదివారం తెల్లవారుజాము నుంచి ఊపందుకుంది. దీంతో ఒర్రెలు, వాగులు పారుతున్నాయి. అన్ని చెరువుల్లోకి వరద నీరు చేరుతోంది. పరకాల సమీపంలోని చలివాగు, ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి వచ్చే వాగు, కమలాపూర్ పెద్ద చెరువును నింపే కోతుల నడుమ వాగుల్లో నీటి ప్రవాహం కొనసాగుతోంది. నగరంలోని నాగారం పెద్ద చెరువులోకి వరద నీరు వస్తున్నది. జిల్లాలో సగటు వర్షపాతం 5.5సెంటీమీటర్లుగా నమోదైంది. అత్యధికంగా శాయంపేటలో 9.2సెంటీమీటర్లు, పరకాలలో 8.4, నడికూడ 7.6, దామెర 7.4, కమలాపూర్ 6.8, ఆత్మకూరు 6.3, హసన్‌పర్తి 5.7, ఎల్కతుర్తి 4.9, కాజీపేట 4.2, హనుమకొండ 4.2, ధర్మసాగర్ 4.0, వేలేరు 3.4, భీమదేవరపల్లి 2.7, అత్యల్పంగా ఐనవోలు మండంలో 2.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే నగరాన్ని ముసురు కమ్మేసింది. రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షం పడుతోంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే తోతట్టు ప్రాంతాలన్ని చిత్తడిగా మారాయి. భారీ వర్షం కురిస్తే పరిస్థితి ఏమిటని భయపడుతున్నారు. కాగా, భారీ వర్ష సూచనతో అధికార యంత్రాంగం అప్రమత్తమయింది. బల్దియా అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలను సిద్ధం చేశారు. డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. కమలాపూర్ మండలంలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండడంతో శ్రీరాములపల్లి, కమలాపూర్ గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. విషయం తెలుసుకున్న ఎంపీడీవో బాబు, సీఐ హరికృష్ణ అక్కడికి చేరుకుని నాలాలను శుభ్రం చేయించడంతో వర్షపు నీరు బయటకు వెళ్లిపోయింది. జిల్లాలో పెద్దదైన శాయంపేట మండలం జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు ఆదివారం సాయంత్రం నుంచి అలుగుపోస్తున్నది. ఇరిగేషన్ శాఖ ఏఈ అమృత్ ప్రాజెక్టుతో పాటు చెరువులను పరిశీలించారు. చలివాగు ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 21 అడుగులు కాగా, 18 అడుగులకు చేరగానే రెండు మత్తళ్లు పోస్తాయి. ప్రాజెక్టు మత్తడి పోస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మాందారిపేట నుంచి సూరంపేటకు వెళ్లే దారిలో కాజ్‌వే పైనుంచి వరద నీరు పోతుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆ రోడ్డు గుండా ఎవరూ వెళ్లకుండా ఎస్సై ప్రమోద్ ముళ్ల కంచెను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడు వానొస్తే రాకపోకలు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సూరంపేట వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోవడంతో సమస్యగా మారిందని చెప్పారు. మండల వ్యాప్తంగా 69 చెరువులు ఉండగా కొప్పుల కొత్తకుంట, జోగంపల్లి బ్రాహ్మణకుంట, వసంతాపూర్ మొద్దుల చెరువు, సూరంపేట పెద్ద చెరువు మరికొన్ని చెరువులు నిండి మత్తడి పోస్తున్నాయి. పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. పత్తి, మక్కజొన్న చేలల్లోకి వరద చేరిందని రైతులు చెప్పారు. గంగిరేణిగూడెం గ్రామ శివారులో దూదేకులకుంట మత్తడి పోస్తుండగా, గ్రామస్తులు మత్తడి నీటిలో వలలు వేసి చేపలు పట్టారు. భారీ వర్షాలతో శాయంపేట నుంచి మైలారం వెళ్లే ప్రధాన దారిపై బుంగ పడింది.

శాయంపేట : మైలారం రోడ్డులో పడిన బుంగ

### బల్దియాలో టోల్ ఫ్రీ నంబర్లు
**కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే**

వరంగల్ : వర్షాల నేపథ్యంలో వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్లను ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. టోల్ ఫ్రీ నంబర్లు 1800 425 1980, 9701999645 వాట్సాప్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. మూడు షిప్టుల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, శిథిలావస్థలో ఉన్న భవనాల సమాచారం కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు.

శాయంపేట : మాందారిపేట కాజువేపై ముళ్ల కంచెను వేసిన ఎస్సై, పోలీసు సిబ్బంది

శాయంపేట : దూదేకులకుంట మత్తడిలో వలలు వేసి చేపలు పడుతున్న గ్రామస్తులు

హనుమకొండ సబర్బన్ : ఐనవోలు చెరువులోకి చేరుతున్న వరద నీరు

కమలాపూర్ : మండల కేంద్రంలో భారీ వర్షంతో ఇండ్లలోకి చేరిన వరద నీరు

## 'వర్షంలో విద్యుత్ పోల్స్‌ను తాకవద్దు'

దామెర, జూలై 21 : వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ పోల్స్‌ను ప్రజలు తాకవద్దని ఏఈ గుర్రం రమేశ్ ఆదివారం కోరారు. వర్షం పడే సమయంలో పోల్స్‌కు కరెంటు సరఫరా అయ్యే ప్రమాదం ఉందని, ఎర్తింగ్‌ల వద్దకు ప్రజలు వెళ్లవద్దని సూచించారు. దుస్తులు ఆరేసేందుకు ఇనుప తీగలను వినియోగించవద్దని, కరెంటు తీగలకు దూరంగా ఉండేలా చూసుకోవాలని కోరారు.

## మత్స్యకార్మికులు చేపల వేటకు వెళ్లొద్దు

ఆత్మకూరు, జూలై 21 : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లో వాగులు వంకలు, కుంటలు చెరువులు నిండి పొంగి పొర్లుతూ ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నాయని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొందని ఆదివారం సీఐ సంతోశ్‌కుమార్ సూచించారు. అలాగే, శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ప్రజలు ఉండవద్దని, ఏమైనా ప్రమాదాలు జరిగితే 100 కాల్ చేయాలని కోరారు.

## శిథిలావస్థ ఇళ్లలోని కుటుంబాలు హాస్టల్స్‌కు తరలింపు

ఆత్మకూరు, జూలై 21 : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్, ఇండ్లల్లో నివాసముంటున్న వారికి పునరావాసం కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి వారిని ఒప్పించి ఎస్సీ, బీసీ హాస్టల్స్‌కు తరలించారు.

## ప్రేమ వివాహం చేసుకున్న జంటపై దాడి

శాయంపేట, జూలై 21 : ప్రేమ వివాహం చేసుకున్న జంటపై దాడి చేసిన అమ్మాయి తరఫు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. హనుమకొండకు చెందిన బైరి నిఖిల్ జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన దానవేని మణిని ప్రేమించాడు. ఈ నెల 16న చిల్పూరు గుట్టలో వివాహం చేసుకున్నాడు. హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో భద్రత కల్పించాలని కోరాడు. ఈ క్రమంలో అమ్మాయి తరఫు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు మాట్లాడారు. అమ్మాయి ప్రేమించిన వాడితో వెళ్తానని చెప్పడంతో అబ్బాయితో పంపించారు. అయితే, నిఖిల్ హనుమకొండలో ఉండడం సరికాదని భావించి శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. విషయం అమ్మాయి తల్లిదండ్రులు తెలిసి పత్తిపాకకు చేరుకొని ప్రేమ జంటపై దాడి చేసి అమ్మాయిని తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. డయల్ 100కు కాల్ చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గొడవను సద్దుమణిగించారు. నిఖిల్ ఫిర్యాదు మేరకు అమ్మాయి తరఫు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బావిలో పడి మహిళ మృతి

లచ్చుమ్మ(ఫైల్)

ధర్మసాగర్, జూలై 21 : ధర్మసాగర్ మండలం రాపాకపల్లె గ్రామం వడ్డెరకాలనీకి చెందిన బొంత లచ్చుమ్మ(55) ఆదివారం బావిలో పడి మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. కాలనీకి చెందిన లచ్చుమ్మ ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. సాయంత్రం వరకూ ఇంటికి రాకపోడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం వెళ్లి చూడగా బావిలో పడి మృతి చెంది కనిపించింది. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే
- భద్రకాళీ బండ్ పరిశీలన

భద్రకాళీ చెరువు కట్ట పరిస్థితిని పరిశీలిస్తున్న మేయర్ సుధారాణి, కమిషనర్ వాకడే

వరంగల్, జూలై 21 : నగరంలో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గుండు సుధారాణి అదేశించారు. ఆదివారం రాత్రి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి భద్రకాళీ బండ్‌ను పరిశీలించారు. నీటి లెవల్, వరద నీటి ప్రవాహన్ని క్షేత్రస్థాయిలో చూశారు. జూపార్క్, బొందివాగు నుంచి వచ్చే వరద నీటిని పరిశీలించారు. గతేడాది భద్రకాళీ చెరువు కట్టకు బుంగ పడిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆమె అధికారులను కట్ట పరిస్థితిపై ఆరా తీశారు. కట్ట బాగానే ఉందని ఇరిగేషన్, బల్దియా అధికారులు వివరించారు. ఆమెతో పాటు బల్దియా ఈఈ రాజయ్య, సీఎంహెచ్‌వో రాజేశ్, ఇరిగేషన్ డీఈ హర్షవర్ధన్ ఉన్నారు.

సోమిడి చెరువును పరిశీలిస్తున్న ఏసీపీ తిరుమల్ రావు

## ఇబ్బందులు ఉంటే సమాచారం ఇవ్వాలి
**కాజీపేట ఏసీపీ తిరుమల్ రావు**

కాజీపేట, జూలై 21 : భారీ వర్షాలతో కాజీపేట పరిధిలోని లోతట్టు ప్రాంతాల కాలనీల వాసులు ఇబ్బందులకు గురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కాజీపేట ఏసీపీ తిరుమల్ రావు సూచించారు. ఆదివారం సాయంత్రం వడ్డేపల్లి చెరువు, సోమిడి చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోతట్టు కాలనీ వాసులకు పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై లవన్‌కుమార్ ఉన్నారు.

## చిన్న వడ్డేపల్లి చెరువును సందర్శించిన వరంగల్ కలెక్టర్

పోచమ్మమైదాన్/కరీమాబాద్, జూలై 21: వరంగల్ దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువును కలెక్టర్ సత్య శారదాదేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ నందిరాంనాయక్, తహసీల్దార్లు ఎండీ ఇక్బాల్, బండి నాగేశ్వర్‌రావుతో పాటు కలిసి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పరిస్థితిపై ఆరా తీశారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని పరిసర కాలనీవాసులకు సూచించారు. ముందు జాగ్రత్తగా గేట్‌వాల్స్ ఎత్తివేయడంతో చెరువు నీళ్లు ఉరకలేస్తూ మత్తడి దుంకాయి. దీంతో గణేశ్‌నగర్, శాంతినగర్, పద్మానగర్, ఏకశిలానగర్, టీచర్స్‌కాలనీ నీటిముంపు నుంచి బయటపడ్డాయి. చెరువు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, కలెక్టర్ 32వ డివిజన్ లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.

## బల్దియాలో బదిలీలు

వరంగల్, జూలై 21 : మహా నగరపాలక సంస్థ కార్యాలయంలో పలు విభాగాల ఉద్యోగులనను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజారోగ్య విభాగంలోని శానిటరీ సూపర్‌వైజర్‌తో పాటు నలుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బదిలీలు అయ్యారు. శానిటరీ సూపర్‌వైజర్ మాదాసి సాంబయ్య ఖమ్మం కార్పొరేషన్‌కు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోల్కొండ శ్రీను, భీమయ్య ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. కరుణాకర్ మహబూబాబాద్ మున్సిపాలిటీ, సురేశ్‌ను పరకాల మున్సిపాలిటీకి బదిలీ చేశారు. 8 మంది హెల్త్ అసిస్టెంట్లు ఎస్ కిరణ్ (పరకాల), ఈ శ్రీను (నర్సంపేట), రామ శ్రీధర్ (మహబూబాబాద్), ఎల్లస్వామి (ఖమ్మం), గొనెల రవీందర్ (పాల్వంచ), బీ సంపత్ (ఇల్లందు), గద్దల శివకుమార్ (ఇల్లందు), ఎస్ శ్యామ్‌కుమార్ (మునుగోడు) మున్సిపాలిటీలకు బదిలీ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్ ఇస్రాయిల్ ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు.

## ఎమ్మెల్యేకు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల వినతి

హనుమకొండ చౌరస్తా, జూలై 21 : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును హనుమకొండలోని ఆయన నివాసంలో తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొగిలిచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. 2023లో తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు హనుమకొండలో జరిగిన సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని టీపీసీసీ అధ్యక్ష హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఐనవోలు కేజీబీవీ స్టాఫ్, పీఈటీ జయశ్రీ, శోభారాణి, సుమలత, సీఆర్టీ శ్వేత ఉన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

హనుమకొండ : ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు

హనుమకొండ/శాయంపేట/కమలాపూర్/ఐనవోలు, జూలై 21: బాలసముద్రంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాన్ని పూజారులు కిశోర్ శర్మ, మణిశర్మ, చందు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన చేశారు. మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, వెయ్యిగండ్ల రమేశ్, పూస సురేశ్ కుమార్ ఏర్పాట్లు చేశారు. శాయంపేటలోని మత్స్యగిరి స్వామి దేవాలయంలో చైర్మన్ సామల భిక్షపతి ఆధ్వర్యంలో అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. గాంధీచౌక్ వద్ద సాయిబాబా పరపతి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, శరత్, గన్ను వేణు, కంబత్తుల ప్రకాశ్, శంకరాచారి, మార్త సుమన్, ఆనంద్, రతన్ పాల్గొన్నారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్, మర్రిపెల్లిగూడెం గ్రామాల్లోని షిర్డీసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయంలో అర్చకుడు పాతర్లపాటి శ్రీనివాస్ ఈ ఆలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించి, ఉప కమిషనర్‌గా ఉద్యోగ విరమణ పొందిన జ్ఞానదేవరెడ్డి, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావును అర్చకుడు పాతర్లపాటి రవీందర్‌తో కలిసి సన్మానించారు. అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, గట్టు పురుషోత్తమశర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, నరేశ్ శర్మ, దేవేందర్, సిబ్బంది అద్దంకి కిరణ్‌కుమార్, మల్లయ్య, రాజు, అభిషేక్ పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ సబర్బన్, జూలై 21 : ప్రభుత్వం ఏటా చేపడుతున్న రైతుబీమా పథకానికి కొత్త రైతులకు దరఖాస్తు చేసుకునేందుకు వ్యవసాయ శాఖ అవకాశం కల్పించింది. కొత్తగా పాస్‌బుక్ జారీ అయ్యి 18 ఏళ్లు నిండిన రైతులు జూలై 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డులను ఆయా రైతు వేదికల్లో అందించాలి. ఒకవేళ నామినీ మైనర్ అయితే రైతు మేజర్ అయి ఉండాలని, రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏడీఏ దామోదర్ తెలిపారు.

## రుణమాఫీ కాని రైతులు సహాయ కేంద్రంలో సంప్రదించాలి

ఐనవోలు, జూలై 21 : తొలి విడుతలో రూ.లక్షలోపు రుణమాఫీ కాని రైతులు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో సంప్రదించాలని ఏవో అడుపు కవిత ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ కేంద్రానికి వచ్చే రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకొని రావాలని సూచించారు.

## సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు

దామెర, జూలై 21 : రైతుల బ్యాంకు అకౌంట్లను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న సమయంలో సైబర్ నేరగాళ్లు రైతుల బ్యాంకు అకౌంట్లపై దృష్టి సారించారనే అవకాశం ఉందని, ఈ మేరకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సెల్‌ఫోన్‌కు బ్యాంకు మెసేజ్, వాట్సాప్ లింక్‌లు, ఓటీపీలు వచ్చినా ఎవరికీ చెప్పొద్దని సూచించారు. సైబర్‌నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

కలెక్టర్‌కు పూల మొక్క అందజేస్తున్న ఈడీ బాలరాజు

హనుమకొండ, జూలై 21: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ నూతన ఈడీ రాపల్లి బాలరాజు ఆదివారం కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. నూతన ఈడీ బాలరాజుకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## 27 నుంచి కేయూ బీటెక్ సెకండియర్ సెమిస్టర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, జూలై 21 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో బీటెక్ సెంకడియర్ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 27 నుంచి జరుగనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి నర్సింహాచారి తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, వివరాలకు కేయూ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని కోరారు.

## గంజాయి విక్రయదారుడి అరెస్ట్

గిర్మాజీపేట, జూలై 21 : గంజాయి విక్రయదారుడిని ఆదివారం వెంకట్రామా జంక్షన్‌లో అరెస్ట్ చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. కాశీబుగ్గ తిలక్‌రోడ్ శివాలయం వద్ద నివసిస్తున్న ప్రైవేట్ ఉద్యోగి బొల్ల శశిధర్ ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం గొడవల కారణంగా 2022 అక్టోబర్‌లో కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నాడు. అప్పటి నుంచి ఏ పని చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో శశిధర్‌కు ముజామిల్ అనే వ్యక్తి పరిచయం కాగా, అతడితో కలిసి గంజాయి తాగడం మొదలు పెట్టాడు. అబ్దుల్ అనే మరో వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి అందులో కొంత ముజామిల్, శశిధర్ సేవించి మిగతా గంజాయిని ప్యాకెట్లుగా మార్చి రైల్వేస్టేషన్, వెంకట్రామా జంక్షన్ వద్ద అమ్ముతూ వచ్చిన డబ్బులతో అవసరాలు తీర్చుకుంటున్నారు. ఈ నెల 15న అబ్దుల్ వద్ద సుమారు అరకిలో గంజాయిని రూ. 5 వేలకు కొనుగోలు చేసి అందులో కొంత భాగాన్ని శశిధర్ వినియోగించుకొని, మిగతా 430 గ్రాముల గంజాయిని పొట్లాలుగా మార్చి కవర్‌లో పెట్టి బైక్‌పై వెంకట్రామా జంక్షన్ వద్ద వేచి ఉన్నాడు. ఈ క్రమంలో ఇంతెజార్‌గంజ్ ఎస్సై వెంకన్న, సిబ్బంది రవీందర్‌రెడ్డి, శివకృష్ణ, ఉపేందర్‌తో పెట్రోలింగ్ చేస్తుండగా శశిధర్ అనుమానాస్పదంగా కనిపించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

ఖిలావరంగల్, జూలై 21: బావిలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బొల్లికుంటలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బొల్లికుంటకు చెందిన ఎర్ర వంశీ(28) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ దవాఖానలో చికిత్స పొందాడు. ఇటీవల బొల్లికుంటకు వచ్చిన వంశీ ఆదివారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.